

# మనం

చిత్తూరు | తిరుపతి

మంగళవారం 1, ఏప్రిల్ 2025

4 పేజీలు




# 2,61,841 మందికి ఎన్టీఆర్ భరోసా

**సామాజిక భద్రత ఫించన్ దారులకు సుమారు 111.82 కోట్ల రూపాయలు పంపిణీకి సర్వం సిద్ధం**

**ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఏప్రిల్, 2025 ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్ద పంపిణీ: జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్**



తిరుపతిటౌన్, మార్చి31,మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఏప్రిల్ 1 వ తారీఖున పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 7.00 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలను, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షించాలని ఆదేశిస్తూ, జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన 2,61,841 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు సుమారు 111.82 కోట్ల రూపాయలు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ ఏప్రిల్ 1 వ తారీఖున మంగళవారం పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ మొత్తాన్ని ఈ నెల మార్చి29 శనివారం నాడే సంబంధిత అధికారులు డ్రా చేసి సేఫ్ కస్టడీ లో ఉంచుకొన్న మేరకు, ఏప్రిల్ 1 వ తారీఖున సిబ్బంది అందరూ ఉదయం 6.30 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేయుట కొరకు వారి పంపిణి ప్రదేశాలకి చేరుకొని ఉదయం 6.45 గం లకు యాప్ ఓపెన్ అయ్యాక పింఛను దారులకు పింఛన్లు పంపిణి చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ పింఛనుదారు ఇంటినుండి ఖచ్చితంగా 300 మీటర్ల పరిధి దాటితే పని చేయదని, పింఛనుదారుల ఇంటివద్దనే పింఛను ఇవ్వాలని, ఏ కారణం చేతనైనా ఇంటివద్ద ఇవ్వడం కుదరక పోతే తగిన కారణాలను యాప్ నందు నమోదు చేయవలయునని తెలియచేసారు. పింఛను దారులకు ముందుగా నమస్కారం పెట్టి గౌరవంగా పింఛను పంపిణీ చేయవలయునని ఆదేశించడమైనది. ఏ కారణం చేతనైనా పింఛను తీసుకోని లబ్ధిదారులకు 02.04.2025 తేదీ వరకు ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన 2,61,841 మంది ఫించన్ దారులకు సుమారు 111.82 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నామని అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, మంగళవారం అదే రోజు 100 శాతం ఫించన్ల పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా ఎంపీడీఓ మరియు మునిసిపల్ కమీషనర్లు పింఛను పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ నెల 1 వ తేదీన పెన్షన్ ఇస్తున్న విషయం ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది ఉదయం వారి పంపిణీ ప్రదేశానికి ఉదయం 6.30 గం.ల లోగా చేరుకుని తప్పకుండా ఆరోజు ఉదయం 7.00 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ ఆదేశించారు . ప్రతి పెన్షన్ పంపిణి చేయు అధికారి పెన్షన్ దారులతో గౌరవ ప్రదంగా వ్యవహరించాలని, అవినీతికి పాల్పడరాదని మరియు ఇంటి వద్దనే ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయవలెనని తెలియజేశారు. ఎవరైనా దీనిని అతిక్రమించినచో క్రమ శిక్షణా చర్యలు తీసుకోబడునని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పింఛన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయాలని అన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫించన్ దారులకు అందరికీ %×ఎ=ా% విధానం పై వ్యక్తిగతంగా తెలియచేయాలని అన్నారు.



## మండలం అంతటా భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

శాంతిపురం మండలం మార్చి 31 మనం న్యూస్ : శాంతిపురం మండలంలో పలు గ్రామాలలో ఆదివారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు విరమించి మరుసటి దినం ఈద్ ఉల్ పితర్ పండుగని నిర్ణయించి అల్లా రక్షణ కరుణ అందరూ పొందాలన్న ఆశయంతో కొత్త వస్త్రాలు ధరించి పరిమళ ద్రవ్యాల వాతావరణంతో ధనిక బీద తేడా లేక సహృదయాలతో అందరికీ మంచి జరగాలని అలింగనం చేసుకొని ఉదయం గ్రామ వీధులలో పండగ సందర్భంగా యువత రంజాన్ కు సంబంధించిన పాటలు పాడుతూ అందరిని మసీదుకు రావాలని చెప్తూ మసీదులకు చేరుకున్నారు. మసీదులు నుండి ప్రార్తనలు చేసు కుంటూ



## సామాజిక సేవలో బాలకృష్ణా రెడ్డికి ఉగాది పుర స్కారం.!

తెలుగు వారి నూతన సంవత్సరాది ఉగాది సందర్భంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా ప్రకటించిన ఉగాది పురస్కారాల్లో భాగంగా సామాజిక సేవా విభాగంలో జి. బాలకృష్ణా రెడ్డి(యూకే )ఉగాదిపురస్కారానికి ఎంపికయ్యారు.. ఆదివారం తిరుపతి కచ్చపి ఆడిటరియంలో జరిగిన ఉగాది వేడుకల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ చేతులమీదుగా జి. బాలకృష్ణా రెడ్డి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ నర్సింహులు, జిల్లా పర్యాటక అధికారి జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..





## బి జీ కృష్ణ యాదవ్ పుట్టినరోజున పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

**గజమాలతో ఘనసన్మానం**

తిరుపతి మార్చి 31 మనం న్యూస్ : తిరుపతి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,ఐదవ వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ బీసీ కృష్ణ యాదవ్ పుట్టినరోజున పలుచోట్ల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . సోమవారం స్థానిక బైరాగి పట్టడం సిపిఐ కార్యాలయం సమీపంలో ఉన్న మాతృశ్రీ అనాథాశ్రమంలో మరియు తిమ్మినాయుడుపాలెం దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద అలాగే విష్ణువాసం పక్కన కోనేటి వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామని ఆ ప్రకటనలో తెలిపారు . సాయంత్రం 6 గంటలకు స్థానిక బైరాగి పట్టెడ కృష్ణ యాదవ్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు , టిడిపి నాయకులు యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ , టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు వెంకట పుష్పావతి , కార్పొరేటర్ అన్నా అనిత, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ , మధుసూదన్ యాదవ్ , టిడిపి నగర మహిళా ప్రధాన అనిత తదితరులు పాల్గొని కృష్ణ యాదవ్ కు దృశ్యాల వల్ల కప్పి పుష్పకచాలని తెంచి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా కూటమి నాయకులు ఎమ్మెల్యే అరుణ శ్రీనివాసులు ను బిజీ కృష్ణ యాదవ్ ను అలాగే నరసింహ యాదవ్ లను




## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఏకాంత సేవకు వినియోగించే

**వెండి ఉయ్యాల విరాళం సుమారు దీని విలువ ఎనిమిది లక్షల రూపాయలు**

కానిపాకం మార్చ్ 31 మనం న్యూస్ శ్రీ స్వామి వారి పవళింపు సేవకు (ఏకాంత సేవ) వినియోగించే వెండి ఉయ్యాల విరాళం సుమారు 7.5 కిలోలు, సుమారు విలువ 8,00,000/- రూపాయలు, దాత - శ్రీ రాధిక హరికృష్ణ గారు, హైదరాబాద్ వాస్తవ్యులు, వీరు నిన్న రాత్రి పవళింపు సేవలో ప్రత్యేక పూజ నిర్వహించి, వెండి ఉయ్యాలను దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ గారికి అందజేశారు, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకట నారాయణ, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై లోకాభి రాముడు



తిరుపతి(టీటీడి),మార్చి31,మనం న్యూస్: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు సోమవారం రాత్రి స్వామివారు గరుడ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 7 గంటలకు సేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ ముఖ్యమైనది. గరుత్మంతుడే శ్రీమహావిష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకఱ్ఱగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా, వాహనంగా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్యసూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండరామస్వామిని వహించి కదిలే తీరు సందర్శనీయమైనది. 108 దివ్య దేశాలలోనూ గరుడ సేవ విశిష్టమైనది.వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ ముని శంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.








# మారిషస్ ప్రజలకు సేవలందించండి

**డాక్టర్. జగదీష్ మారిషస్ ప్రదాని పిలుపు**

**మారిషస్ - మార్చి 30, 2025 మారిషస్ లో 'విశ్వవైద్యా దివాంగాబందు' అవార్డు అందుకొన్న డాక్టర్ జగదీష్**

**డాక్టర్ నవీన్ చంద్ర రామ్ గులామ్**



తిరుపతి, మార్చ్ 31: దివ్యాంగులకు విశేష సేవలందించిఎముకల వ్యాధి నివారణలో ప్రపంచంలోనే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తేచ్చుకొని విశిష్ట కీర్తి గడించిన టీటీడి బర్డ్స్ హాస్పిటల్ మాజీ డైరక్టర్ డాక్టర్ జగదీష్ తన సేవలను మారిషస్ ప్రజలకు అందించాలని మారిషస్ ప్రదాని డాక్టర్ నవీన్ చంద్ర రామ్ గులామ్ కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ కు విశ్వ వైద్య దివాంగు అనే పతిష్టాక అవార్డు ను ప్రదాని డాక్టర్ నవీన్ చంద్ర రామ్ గులామ్ తన చేతుల మీదుగా ప్రధానచేసారు.మారిషస్ తెలుగు మహా సభ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ తెలుగు ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. ఫీనిక్స్‌లోని ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ ఇండియన్ కల్చర్‌లో తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, శ్రీ విశ్వావసు నామ తెలుగు ఉగాదిని మారిషస్‌లోని తెలుగు వారు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రముఖ సామాజిక–సాంస్కృతిక సంస్థ మారిషస్ తెలుగు మహా సభ నిర్వహించిన ఈ కార్యక్రమం తెలుగు ప్రజల వారసత్వం మరియు సంప్రదాయాలను పరిరక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి ఒక వేదికగా నిలచింది. కార్యక్రమం సాంప్రదాయ తెలుగు నూతన సంవత్సర ఆచారాలతో ప్రారంభమైంది, వీటిలో భాగంగా మా తెలుగు తల్లి, దీప ప్రజ్వలనం మరియు గణపతి వందనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత వైద్య నిపుణుడు డాక్టర్ గుడారు జగదీష్ వైద్య రంగంలో చేసిన అసాధారణ కృషికి, ముఖ్యంగా వికలాంగుల శ్రేయస్సు కోసం వారి యొక్క అచంచలమైన అంకితభావానికి గుర్తింపుగా మారిషస్ ప్రధాన మంత్రి సత్కరించారు.

నాలుగు దశాబ్దాలుగా వికలాంగుల పునరావాసం మరియు సమాజ సేవకు అంకితమైన డాక్టర్ జగదీష్ దేశ విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన అవిశ్రాంత సేవ ఎంతో మంది అభాగ్యుల జీవితాలను ప్రభావితం చేసింది. ఈ సేవలను గుర్తించిన మారిషస్ ప్రధాన మంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రామ్ గూలమ్ డాక్టర్ గుడారు జగదీష్ ను "విశ్వ వైద్య దివ్యాంగ బంధు" అవార్డుతో సత్కరించారు. డాక్టర్ జగదీష్ అసాధారణ మానవతా స్ఫూర్తిని మరియు అంకితభావాన్ని మారిషస్ ప్రధాని ప్రశంసించారు. డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ తనను ఈ గౌరవ పురస్కారానికి ఎంపిక చేసినందుకు మారిషస్ తెలుగు మహా సభ సభ్యులకు, మారిషస్ ప్రధాన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సంధర్భంగా మారిషస్ ప్రధాన మంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రామ్ గూలమ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ఒక సాధారణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన డాక్టర్ జగదీష్ కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీ మరియు మంగళూరులోని మణిపాల్ విశ్వవిద్యాలయం వంటి ప్రఖ్యాత వైద్య సంస్థలలో వైద్య విద్యను అభ్యసించి ఆర్థోపెడిక్స్ విభాగంలో నైపుణ్యం పొంది, ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ సంస్థల నుండి అత్యాధునిక పద్ధతులలో అధునాతన శిక్షణ సైతం తీసుకున్నారని తెలిపారు. అమెరికా, జర్మనీ, ఇంగ్లాండు, ఇటలీ, ఫ్రాన్స్, నైజీరియా, కెన్యా, ఒమన్, స్విట్జర్లాండ్ మరియు మారిషస్‌లలో కూడా ఉచిత క్యాంపులు నిర్వహించి తన సేవలను విస్తరించి, అనేక జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్స్‌లో తన పరిశోధనలు ప్రచురించారని తెలిపారు. రాబోయే రోజుల్లో మారిషస్‌కు కూడా డాక్టర్ జగదీష్ తన సేవలను అందించాలని ప్రధాని కోరారు.

ప్రధానమంత్రి తన ప్రసంగంలో, తెలుగు సంస్కృతిని కాపాడటానికి, ప్రోత్సహించడానికి మరియు సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపే వ్యక్తులను గుర్తించడంలో మారిషస్ తెలుగు మహాసభ యొక్క నిబద్ధతను ప్రశంసించారు. డాక్టర్ జగదీష్ అంకితభావం మరియు సమాజం పట్ల సేవానిరతిని ఆయన ప్రశంసించారు. ఆయన సేవ అందరికీ ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

"ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ గుర్తింపు నాకే కాదు, సమాజానికి సేవ చేయడానికి తమ జీవితాలను అంకితం చేసే ప్రతి వైద్యునికి ఈ గౌరవం దక్కుతుంది. ప్రతి ఒక్కరికీ అవసరమైన ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉండేలా నా సేవలను కొనసాగించడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని డాక్టర్ జగదీష్ అన్నారు.

మారిషస్ తెలుగు మహా సభ ప్రతినిధులు మాట్లాడుతూ టి.టి.డి. బర్డ్ ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్‌గా, డాక్టర్ జగదీష్ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా ఉచిత పోలియో సర్జికల్ మరియు స్క్రీనింగ్ శిబిరాలకు నాయకత్వం వహించారని, నలభై మూడు సంవత్సరాల తన సేవలో భారతదేశంలో మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో వికలాంగుల జీవితాలను మెరుగుపరచడానికి అనేక క్యాంపులను నిర్వహించి, 1,83,000 కు పైగా శస్త్ర చికిత్సలు చేయడం ద్వారా ఎంతో మందిని అంగ వైకల్యం పై విజయం సాధించేలా చేశారని తెలిపారు. ఈ విజయం ప్రపంచవ్యాప్తంగా అసమానమైనదని గుర్తు చేశారు.

రాబోయే సంవత్సరాన్ని శ్రీ విశ్వావసు నామ సంవత్సరము అంటారు. దీని అర్థం ఇది విశ్వానికి సంబంధించినది. అదేవిధంగా, ప్రపంచ వ్యాప్తంగా పర్యటించి తన సేవలను అందించిన డాక్టర్ గుడారు జగదీష్ కూడా మొత్తం విశ్వానికి సంబంధించిన వైద్యుడు కాబట్టి విశ్వావసు పేరిట "విశ్వ వైద్య దివ్యాంగ బంధు" అవార్డుతో ఆయనను సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు వారి యొక్క కళాత్మక వారసత్వాన్ని ప్రతిబింబించే శాస్త్రీయ నృత్యాలు, జానపద పాటలు మరియు సాంప్రదాయ సంగీతంతో సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

ఈ అవార్డు ప్రదానోత్సవంలో మారిషస్ ప్రధాన మంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రామ్ గూలమ్ తో పాటు ఉప ప్రధాన మంత్రి శ్రీ పాల్ రేమండ్ బెరెంజర్, ప్రజాసేవలు మరియు పరిపాలనా సంస్కరణల మంత్రి శ్రీ లుచ్‌మన్ రాజ్ పెంటియా, విద్య, కళలు మరియు సాంస్కృతిక శాఖా మంత్రి శ్రీ మహేంద్ర గోండీయా, మారిషస్‌లో భారత హైకమిషనర్ శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ, ఇందిరా గాంధీ భారత సంస్కృతి డైరెక్టర్ డాక్టర్ కాదంబినీ ఆచార్య, మారిషస్ తెలుగు మహా సభ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## రంజాన్ పర్వదిన వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు కోనేటి సుమన్ కుమార్

మార్చ్ 31మనం న్యూస్ నారాయణవనం: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నారాయణవరం మండల కేంద్రంలో సోమవారం ముస్లింల పవిత్ర పండగ అయిన రంజాన్ వేడుకల్లో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనయుడు జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లింల ప్రార్థన మందిరానికి వెళ్లి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారుసుమారు 30 రోజులపాటు రంజాన్ ఉపవాసాన్ని స్వీకరించిన ముస్లిం సోదరులకు ఈ ఏడాదంతా మంచే జరగాలని కోరారు అనంతరం ముస్లిం సోదరుల ప్రార్థనలో పాల్గొని ఆలయం చుట్టూ సుమారు 10లక్షలతో కాంపౌండ్ వాళ్ళు నిర్మించడానికి సహకరిస్తానని హామీ ఇచ్చారుఅంతకుముందు జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్ ని ముస్లిం సోదరులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మొయిద్దీన్ షాజహాన్ అలీ భాయ్ముస్లిం సోదరులు అధిక

## చంద్రగిరి ఈద్గా మైదానంలో ఘనంగా రంజాన్ వేడుకలు..





చంద్రగిరి, మార్చి 31 మనం న్యూస్ : ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్. "ఈద్-ఉల్-ఫితర్" సందర్భంగా పులివర్తి వినీల్ ముస్లిం సోదరి, సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. 30 రోజుల పాటు నియమ నిష్టలతో అల్లాను ప్రార్థించే ముస్లిం సోదరుల దీక్ష ప్రశంసనీయమని పేర్కొన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పై దాడి జరిగినప్పటికీ, ప్రజల ఆశీర్వాదంతో ఆయన ప్రాణాలతో ఉన్నారని వినీల్ తెలిపారు. ముస్లిం సోదరులు అందించే ఆశీర్వాదం తమ కుటుంబానికి ఎంతో విలువైనదని చెప్పారు. గత ఎన్నికలకు ముందు "ఈద్-ఉల్-ఫితర్" పండుగ సందర్భంగా ఇదే ప్రదేశంలో ముస్లిం సోదరులను కలిసిన విషయాన్ని గుర్తుచేసారు. అందరి ఆశీర్వాద బలంతో ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలిచారని చెప్పారు. మేము ఎల్లప్పుడూ మీకు రుణపడి ఉంటామని, మత, రాజకీయ భేదాలను విడిచిపెట్టి ప్రజాసేవ చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తమతో నేరుగా సంప్రదించాలన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నానికి జ్వరం రావడంతో ఆయన రాలేకపోయినప్పటికీ మీ ఆశీస్సులు ఎల్లప్పుడు మా కుటుంబం పై ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులను గుండెలకు హత్తుకొని ఈద్ ముబారక్ చెబుతూ "రంజాన్ శుభాకాంక్షలు" తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్..!

**ముస్లీం సోదరులకు అల్లా దీవెనలు అందాలి..**

**రంజాన్ వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి..**





చంద్రగిరి, మార్చి 31 మనం న్యూస్ :రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్నిపురస్కరించుకొని చంద్రగిరి ఈద్గా మైదానంలో సోమవారం జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ పండుగ హిందూ,ముస్లింల ఐక్యతకుప్రతీక గానిలుస్తుం దన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఇలాంటి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని అన్నారు. నెల రోజుల పాటు ఉపవాసాలు చేపట్టి పవిత్ర మనస్సుతో అల్లాను ధ్యానించడం శు భ పరిణామం అన్నారు. రంజాన్ మాసం పవిత్ర మాసంగా పరిగణించే ముస్లీం సోదరులకు మంచి జరగాలని,ఆకుటుంబాల కుఅల్లాదీ వెనలుఅందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా ననిచెప్పారు. అంతకుముందుముస్లీంమత గురువుల ఆశీస్సులు తీసుకున్న మోహిత్ రెడ్డి ప్రార్ధనలు పూర్తి చేసుకున్న ప్రతి ముస్లీం సోదరునితో కరచాలనం చేస్తూ ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకొట్టాల చంద్రశేఖర్ రెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి,మస్తాన్,జార్ బహర్,మాధవ రెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి,కోటీశ్వరరెడ్డి,సిద్ధిక్ భాషతోపాటు వైకాపా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన

తిరుపతి క్రైమ్,మార్చి31,మనం న్యూస్: హైవే రోడ్డు లో వార్తా క్రాస్ మరియు ఆర్.సి పురం జంక్షన్ వరకు వాహన సోమవారం తనిఖీలు నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు. వ్యతిరేక దిశలో వస్తున్న ద్విచక్ర వాహనాలు,21 ఆటోలు మొత్తం వాహనాలను సీజ్ చేశారు.వాహన తనిఖీల్లో భాగంగా వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని.ద్విచక్ర వాహనం నడుపునప్పుడు మొబైల్ ఫోన్ ను ఉపయోగించరాదు. ట్రిపుల్ రైడింగ్ నడపరాదు. మద్యం సేవించి వాహనం నడుపు రాదుడ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి.మైనర్లకు ద్విచక్ర వాహనం ఇస్తే తండ్రి మీద కేసు అవుతుంది.ట్రాఫిక్ పాయింట్ నందు ట్రాఫిక్ సిగ్నల్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి.వాహనం నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా సంబంధిత రికార్డులు కలిగి ఉండాలని సూచించడం అయినది.వాహనదారులకు కొత్త మోటర్ వెహికల్ చట్టం - 1998 (అమెండ్మెంట్ ఇన్ - 2019) పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయక్ ట్రాఫిక్ సిఐ,బాలాజీ ఎస్.ఐ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ నూతన కమిటీ ఎన్నిక



తిరుపతి రూరల్: విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం వార్షికోత్సవం తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి లోని ప్రవేట్ పాఠశాల లో సమావేశం 31.03.25 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రామ్మూర్తి రెడ్డి, కార్యదర్శిగా తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులుగా కుమార్ స్వామి రెడ్డి, కోటిరెడ్డి, కోశాధికారిగా సిమ్స్ మాజీ డిప్యూటీ డైరెక్టర్. (పీ . ఆర్. ఓ) డాక్టర్. వై వెంకటరామ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా, పార్వతి,శంకరయ్య, కేశవరెడ్డి, స్విబ్రహ్మణ్యం రెడ్డి, రామచంద్రారెడ్డి, గౌరవాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై నటువంటి కమిటీ విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించడంతోపాటు సామాజికసేవాకార్య క్రమాలు నిర్వహించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తామని తెలియజేశారు. అందులో భాగంగా ఈరోజు ధ్యాన తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం స్విమ్స్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ పి డాక్టర్ వై వెంకటరామ రెడ్డి (పి.ఆర్.ఓ) గారు గ్రంథాలయం నిర్వహణ కోసం 12 వేల రూపాయలును విరాళంగా ప్రకటించడం జరిగింది

## తెట్టు పాలేటి గంగమ్మ గుడికి రూ.10 వేలు విరాళం



కురబలకోట, మార్చి 31, మనం న్యూస్: మండలంలోనిజల్లావారిపల్లికి చెందిన గుర్రాల మద్ది రెడ్డి శంకరమ్మ, వీరి కుమారుడు, కోడలు గుర్రాల మదన్మోహన్ రెడ్డి, భావన, గుర్రాల మాధవి కలిసిపాలేటి గంగమ్మ గుడి వంటశాల సామాగ్రి కొరకు కావలసిన వస్తువులు కొనుటకు ఆలయ ధర్మకర్త పూజారి అంజికి పూజారి చిన్నగంగులు, పూజారి రమణ, పూజారి గంగాధర్ సమక్షంలో అందజేశారు

## నిత్యాన్నదాన పథకానికి1,00,116 రూపాయలు



కానిపాకం మార్చి 31 మనం న్యూస్ శ్రీ స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ విరాళం - 1,00,116/- రూపాయలు, (ఆన్లైన్ ద్వారా) దాత - సురేందర్ రెడ్డి గారు, నాగం కర్నూల్, తెలంగాణ వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## క్షత గాత్రులకు పండ్లు పంపిణీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వి. నిధి



వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 31: వెదురు కుప్పం మండలం యనమల మంద గ్రామస్తులు మొన్నటి రోజున ట్రాక్టర్ పడిపోవడం జరిగింది. క్షత గాత్రులకు సోమవారం పండ్లు పంపిణీ చేసి పరామర్శిస్తు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వి. నిధి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నిధి మాట్లాడుతూ వైద్య అధికారులతో మాట్లాడుతూ వీళ్లకు మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు తెలియజేశారు. వి.నిధి వెంట గాదంగి వెంకటేష్, ఆళ్ళమడుగు దేవేంద్ర, ఆర్ఎస్ఎస్ .రోశయ్య, రాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



కోదమ్మ చౌడేపల్లి మార్చి 31 మనం న్యూస్: చౌడేపల్లి మండలంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు మేధార దొడ్డి సంత గేటుల పొద్దగల మసీదుల నుంచి ముస్లిం సోదరులు చౌడేపల్లి పట్టణంలో ర్యాలీగా వెళ్లి చెడు గుట్లపల్లి రోడ్డు వద్ద గల ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు అదేవిధంగా దాదేపల్లి కాన్సాబ్ మెట్ట బుట్టకపల్లి ఏ కొత్తకోట కోటూరు అంకుతోటపల్లి మర్రిమాకులపల్లి తదితర గ్రామాల్లోనూ ముస్లిం సోదరులు మసీదుల్లోనూ ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు హిందూ ముస్లిం సఖ్యతను చాటుతూ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.



## రంజాన్ నాడు 150 మందికి పైగా అన్నదానం చేసిన ఇంతియాజ్ బాబు

గుడిపాల మార్చి 31 మనం న్యూస్ సంవత్సరం వస్తున్న రంజాన్ పండగకు ఇంతియాజ్ బాబు వాళ్ళ కుటుంబ సభ్యులు పేదలకు అన్నదానం చేయడం ఎప్పుడు నుంచి కొనసాగుతున్నాయి. కానీ ఈ సంవత్సరం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి చెన్నకేశవులు మాజీ ఎంపీపీ దీప శ్రీలు కలుసుకోవడం రంజాన్ పండుగకి కల కట్టినట్టుగా ఉందని బాబు ఇంతియాజ్ తెలిపారు అదేవిధంగా పేదలు అన్నదానాన్ని స్వీకరించారు అదేవిధంగా గ్రామస్తులు కూడా రంజాన్ పండుగ నాడు బాబు ఇంతియాజ్ గుర్రాల మిట్ట తమ స్వగృహంలో గ్రామస్తులు కూడా భోజనాన్ని స్వీకరించినట్టు తెలిపారు. పండగ సంతోషకరంగా ముగిసిందని బాబు ఇంతియాజ్ తెలిపారు.,. రంజాన్ పండుగలో టిడిపి మాజీ ఎంపీపీ బాలాజీ నాయుడు, సర్పంచ్ ఉదయ మధు లు కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు

## గుండ్లూరు నారాయణమ్మ ప్రథమ వర్ధంతి.



పీలేరు మార్చి 31మనం న్యూస్: గుండ్లూరు నారాయణమ్మ వైఫ్ ఆఫ్ జి ఎన్ నాగయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వారికుమారులు కీర్తిశేషులు గుడ్లూరురామకృష్ణ, కోడలు సావిత్రమ్మ,మనవడు వెంకటేష్,గుండ్లూరు జయశంకర, గుండ్లూరు గోపి(జర్నలిస్ట్) కుమార్తె కామాక్షిపద్మావతి రామనారాయణ మనవళ్లు నాగేంద్రబాబు వైఫ్ ఆఫ్ సునీతకుమార్తె ఆద్యశ్రీ, మనవరాలు మనిషా, బాలాజీ. జివిన్ నాగయ్య నారాయణమ్మకు నలుగురు సంతానం కలిగిన తర్వాత చిన్న వయసులోనే భర్త మరణంతో రామాయణంలోని సీతాదేవిలాగా కష్టాలు పడిన నారాయణమ్మ కష్టాలను ఇష్టాలు చేసుకుని తన పిల్లలను పెంచి పోషించి పెద్ద చేసింది. ఓ పెద్ద కుటుంబంలో పుట్టిన నారాయణమ్మ ఎవరిని ఏ రోజు చేయి చూసి సహాయం కోరింది లేదు అట్లనే పట్టు వదలని విక్రమార్కురాలలో తన కష్టం పడుతూ పిల్లల్ని ఒకరి సహాయ సహకారాలు ఆశించరాదని హుకుం జారీ చేసింది. తనతోడుపుట్టిన అన్నతనఆస్తిపాస్తులు మోసం చేసి లాగేసుకున్న చెల్లించని హృదయం పగ తీర్చుకునే తత్వం తనది కాదని ఓర్పు కర్మానుసారం జరుగుతుందని తలచి సహనంతో జీవితం కొనసాగించిన మహా మనిషి నారాయణమ్మ తన పిల్లలు ఏ రోజుతనమాట తన గీసిన గీతదాటేవారు కాదు ఒక ఆత్మవిశ్వాసంతో తన పిల్లల్ని పెంచి పెద్ద చేసిన ధైర్య సాహసి. ఎవరికీ తలవంచని తత్వం బంధువులు చుట్టాలు కుటుంబ సభ్యుల చేత ఎన్నో అవమానాలు విమర్శలు ఎదుర్కొని చివరికిఅందరూ నా బంధువుఅనేలా తన ఇంటికి రప్పించుకున్న పౌరుషంగల మహిళగా అందరి చేత శభాష్ అనిపించుకున్న నారాయణమ్మ మార్చి 30 2024 కార్డుయక్అరెస్టుతో దైవ సన్నిధికి చేరుకుంది ఆ మహా తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఏ జన్మలో ఏ లోకంలో ఉన్న పుణ్యలోకాలు ప్రార్థించాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ మీకు ఘన నివాళులు అర్పిస్తున్నాం.

## నాంచారమ్మ మృతదేహానికి నివాళులర్పించిన వైకాపా చిత్తూరు జిల్లా ఇంచార్జ్ ఎంసీ విజయానంద రెడ్డి...



ఎస్ఆర్ పురం మార్చి 31( మనం న్యూస్)..మండలం లోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త నాచారమ్మ మృతదేహానికి ఏపీ రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ మాజీ వైస్ చైర్మన్ ఎం సి విజయానంద రెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మా కుటుంబానికి అన్ని విధాలుగా తోడుంటామని భరోసానించారు..ఈ కార్యక్రమంలోని చిత్తూరు జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి విజయబాబు, సీనియర్ నాయకులు శ్రీధర్, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### కలికిరి లో ఘనంగా రంజాన్

## (ఈద్-ఉల్ -ఫితర్) పండుగ వేడుకలు



కలికిరి మార్చి 31 మనం న్యూస్ :కలికిరి క్రాస్ రోడ్డు లోని ఈద్గా మసీదులో రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముప్పై రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం ఈద్ నమాజ్ కు ముస్లిం సోదరులు సాంప్రదాయ దుస్తులను ధరించి వేడుకలకు హాజరయ్యారు ఈద్గా మైదానంలో నమాజ్ తో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ముతవల్లిలు ధార్మిక ఉపదేశాలు వినిపించారు నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జకాత్ రూపంలో తమ సంపాదన లో కొంత పేదలకు దానం చేశారు. ఈ పండుగ వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఏప్రిల్ 2 నుండి 4వ తేదీ వరకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నూతన ధ్వజస్తంభం సంప్రోక్షణ

తిరుపతి (టీటీడీ),మార్చి31,మనం న్యూస్: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 2 నుండి 4వ తేదీ వరకు నూతన ధ్వజస్తంభం సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఏప్రిల్ 1న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 2న ఉదయం 8 నుండి 11.15 గంటల వరకు వైదిక కార్యక్రమాలు, వాస్తుహోమం, సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు కళాపకర్షణ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 3న ఉదయం 8.15 నుండి 11 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు జీవ ధ్వజస్తంభ మహా శాంతి అభిషేకం, పూర్ణాహూతి జరుగనుంది. ఏప్రిల్ 4న ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు మహా పూర్ణాహూతి, కుంభ ప్రోక్షణ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.


# ఉగాది సందర్భంగా బెండనకుప్పం ప్రీమియర్ లీగ్ క్రికెట్



శాంతిపురం మండలం మార్చి 31 మనం న్యూస్: ఉగాది పండుగ సందర్భంగా బెండను కుప్పం గ్రామంలో రెండు రోజులుగా నిర్వహించినటువంటి (బిపిఎల్ )బెండనకుప్పం ప్రీమియర్ లీగ్ నందు సోమవారం జరిగినటువంటి ఫైనల్ మ్యాచ్లో బెండనకుప్పం టైటాన్స్ టీం కెప్టెన్ అనిల్ కుమార్ సారథ్యంలో వైస్ కెప్టెన్ అజయ్ కుమార్, ఆటగాళ్లు కార్తీక్, ఉదయ్, తేజు, సాజన్, శివ ప్రసాద్, శ్రీహరి, కేతన్ విగ్నేష్, అఖిల్, లల్లీ బాబు తమ ప్రత్యర్థి టీం, బెండన కుప్పం బుల్స్ జట్టుపై ఘన విజయం సాధించి ట్రోఫీని అందుకున్నారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా బెండనకుప్పం గ్రామానికి చెందినటువంటి యువకులు అజయ్ కుమార్, సురేష్ అను ఇద్దరు యువకులు బాధ్యత తీసుకుని ముందుండి టోర్నమెంటును ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉగాది పండుగ ఉత్సాహం అంతా నింపి చక్కగా నడిపించారు. ఈ ట్రోఫీని రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఐ నరేష్ చేతులమీదుగా టీం ఓనర్ బాబు చంద్ర నాయుడు అందుకొని టీం కెప్టెన్ మరియు టీమ్ మెంబర్స్ కు అందించాడు. కేవలం బెండన కుప్పంలో ఉన్న యువకులందరూ కలిసి నాలుగు జట్లుగా ఏర్పడి ఈ బిపిఎల్ టోర్నమెంట్లో పాల్గొనడం బెండనకుప్పం గ్రామానికి ఉన్నటువంటి ఐక్యతను సూచిస్తుంది చుట్టుపక్కల గ్రామాల నుండి విశేషంగా ప్రజలు ఈ టోర్నమెంట్ వీక్షించడానికి రెండు రోజులుగా వచ్చి ఆటగాళ్ళను ఉత్సాహపరిచి అభినందించారు. టోర్నమెంట్లో విశేష ప్రతిభ కనబరిచిన కార్తీక్ రాళ్ళబూదుగూరు ఎస్ఐ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అందుకోవడం జరిగినది. ఈ బిపిఎల్ సీజన్ 1 టోర్నమెంట్ విజేతగా బెండనకుప్పం టైటాన్స్ టీం విజయం కెప్టెన్ అనిల్ కుమార్ సారథ్యంలో విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారు.

### ఒంటిమిట్ట శ్రీరామనవమి

# బ్రహ్మోత్సవాల పనుల పరిశీలన





ఒంటిమిట్ట/తిరుపతి,మార్చి31,మనం న్యూస్:ఒంటిమిట్ట ఏకశిలానగర ంలో ఏప్రిల్ 05 నుండి ఏప్రిల్ 15 వరకు జరుగనున్న శ్రీ కోదండరామ స్వామి ఆలయం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనులను టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం పరిశీలించారు. వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా.చెరుకూరి శ్రీధర్, ఎస్ప జీ అశోక్ కుమార్ లతో కలసి సోమవారం కల్యాణ వేదిక ప్రాంగణాన్ని టిటిడి జేఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరిన జేఈవో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణ వేదిక పక్కన ఉన్న పీఏసీ బిల్డింగ్ పనులను పరిశీలించారు. ఏప్రిల్ 11వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప ఎయిర్ పోర్ట్ నుండి ఒంటిమిట్ట కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకోనున్న నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రానున్న మార్గాలలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో చర్చించారు. బాకారాపేటలో పార్కింగ్ రోడ్ డైవర్షన్ మార్గాలను, భక్తులు ప్రవేశించే, నిష్క్రమణ మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాలరీలలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, సీతారాముల కళ్యాణం ముత్యపు తలంబ్రాలు ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ల ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల్లో గ్యాలరీల నుండి బయటకు వచ్చేలా అత్యవసర మార్గాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద పెండింగ్ పనులు, మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దాదాపు 2 వేల మంది పోలీసు సిబ్బందితో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి తొక్కిసలాటలకు అవకాశం లేకుండా క్షేత్ర స్థాయిలో పటిష్టంగా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కల్యాణ వేదిక ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన పలు సూచనలకు తగ్గట్లుగా అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక, పోలీసు, అన్నప్రసాదాలు పంపిణీకి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జేఈవో సూచించారు. అనంతరం పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ, పోలీసు, టిటిడి అధికారుల సమావేశంలో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో టిటిడి సీఈ సత్యనారాయణ,ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహర్, కడప ఆర్డీవో జాన్ ఎర్విన్, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీమతి సాయి శ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పార్కులో వాకర్స్ కు మజ్జిగ పంపిణి

### ధాత వాకర్స్ సభ్యులు కొత్తపల్లి మునిరత్నం

### అతిథులుగా ఆర్కాట్ కృష్ణ ప్రసాద్





తిరుపతి మార్చి 31 మనం న్యూస్ స్థానిక మున్సిపల్ ప్రకాశం పార్క్ లో వాకర్స్ కు మజ్జిగ ప్యాకెట్లు తాత వాకర్ సభ్యులు కొత్తపల్లి మండలం ఆధ్వర్యంలో అతిథి వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ చేతుల మీదుగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు . సోమవారం ఉదయం 7 గంటలకు తిరుపతి తిరుమల బైపాస్ రోడ్డు నందలి ప్రకాశం మునిసిపల్ పార్క్ నందు వాకింగ్ కు విచ్చేసే వాకర్స్ కు ప్రకాశం మునిసిపల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధాత వాకర్స్ సభ్యులు కొత్తపల్లి మునిరత్నం సహకారంతో సుమారు 200 మందికి మజ్జిగ ప్యాకెట్ ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండివేసవిలో ఉపశమనంలో భాగంగా వాకర్స్ కు స్వచ్ఛమైన మజ్జిగను అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక తిరుపతిలోని అన్ని వాకర్స్ పార్కులలో వాకర్స్ కు మజ్జిగ పంపిణి చేసేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తరువాత ప్రకాశం మునిసిపల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ లో భాగంగా మజ్జిగ పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఒక నెలరోజులు ప్రతిరోజు మజ్జిగ అందించడానికి ధాతలు ముందుకు వస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, ప్రకాశం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్, కార్యదర్శి చంద్రకాంత్, ప్రతినిధులు కొత్తపల్లి మునిరత్నం, కొత్తపల్లి శంకరయ్య , సోనీ వెంకటేష్ , మునిబాబు,కేశవులు , దేవా , నాయుడు, వెంకట్రామ చెట్టి తదితరులు పాల్గొన్నారు.

# మా చంద్రన్న కోరుకున్న విధంగా పనిచేస్తా






యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ .

తిరుపతి మార్చ్ 31 మనం న్యూస్: మా "చంద్రన్న " కోరుకున్న విధంగా రాష్ట్ర వ్యాప్తంగా యాదవులు బిసి ల సంక్షేమం అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తానని పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తా అని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి .నరసింహ యాదవ్ అన్నారు .నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం 1982 నుండి పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, ఎన్.టి.ఆర్ అభిమానిగా,నారావారి కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యంతో 43 ఏళ్ల రాజకీయ జీవితంలో పార్టీలో అత్యధిక పదవులలో, ఆ పదవులకే వన్నె తెచ్చేలా చేశానని రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. నాటినుండి నేటి వరకు పార్టీ ఆదేశానుసారం, రాష్ట్రస్థాయి పదవులు, జిల్లాస్థాయి పదవులే కాకుండా పార్టీ పరిశీలకులుగా కూడా వివిధ ప్రాంతాలలో పనిచేశారన్నారు. ఎక్కడ గాని నాకిచ్చిన బాధ్యతను విస్మరించకుండా పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించి పార్టీ ఎదుగుదలకు కృషి చేశానన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు తదనగుణంగా ఆయన ఇచ్చే ఆదేశాలను తూచా తప్పకుండా పాటించానన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హాయంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో ఒక్కసారి కూడా మీటింగ్ నిర్వహించినట్లుగా రుజువులు లేవని, మినిట్ బుక్ కూడా మెయింటైన్ చేయలేదన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రతి మూడు నెలలకు ఓసారి మీటింగ్ జరిపి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యాదవ సామాజిక వర్గానికి సంబంధించిన వారికి కార్పొరేషన్ ద్వారా ఎటువంటి మేలు జరుగుతుందో వాటన్నింటినీ తెలుసుకొని తదనుగుణంగా వారికి మేలు చేయాలని ఆలోచన ఉందని, దీనికి ఉన్నతాధికారులు తగిన సహకారాన్ని అందించాలని ఇప్పటికే కోరానన్నారు. అన్ని జిల్లాలలో పర్యటిస్తూ ఆయా ప్రాంత యాదవుల పరిస్థితిని సమీక్షించి వారికి ఆర్థిక చైతన్యం చేయడానికి కార్పొరేషన్ ద్వారా ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్నారు. తిరుపతిలో బీసీ భవన్, జగజ్జీవన్ రామ్ భవన్, కాపు భవన్ ముఖ్యంగా జర్నలిస్టు సోదరులకు హౌసింగ్ ద్వారా ఇళ్లను కేటాయించడానికి ప్రత్యేక లక్ష్యంగా పనిచేస్తానన్నారు . వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధి కోసం దశాబ్దాల నుండి తమ కుటుంబం పోరాడుతోందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూరు భాస్కర్ యాదవ్ టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు వెంకట పుష్పావతి యాదవ్,, యాదవ సంఘం నాయకులు కట్టా జయరాం యాదవ్, బిసి నాయకులు లక్ష్మయ్య సుబ్బయాదవ్, రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవి ప్రమాణ స్వీకారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నేను 2-4-2025 బుధవారం ఉదయం 9 %శీ% 12 గంటలకు డైరెక్టర్ ల తో కలిసి ప్రమాణస్వీకారం చేస్తున్నాము అని అలాగే తిరుపతి లో తేదీ 4-4-2025 న శుక్రవారం ఉదయం 9 గంటలకు టవున్ క్లబ్ ఎన్.టి.ఆర్ విగ్రహం నుండి తుడ కార్యాలయం వద్ద గల "కచపి"ఆడిటోరియం వరకు ర్యాలీ లో పాల్గొని అనంతరం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొంటాము అని తెలిపారు .

### ముస్లీంల సంక్షేమానికి

# ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి: ముస్లీంల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈద్గా మైదాన సమస్యను సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈద్గా మైదానంలో సోమవారం జరిగిన రంజాన్ ప్రార్థనల్లో ముస్లీం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రార్థనలు అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ దివ్య ఖురాన్ అవతరించిన నెల కావడంతో ముస్లీంలకు రంజాన్ నెల ప్రత్యేకమైనదన్నారు. క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావన కలయిక రంజాన్ నెలని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇమామ్ లు, మౌజన్ లకు నెలకు ఐదు వేలు, పదివేల రూపాయులు అందిస్తోందని ఆయన తెలిపారు. అలాగే మసీదుల నిర్వహణ కోసం ఐదు వేల రూపాయలను ఇస్తోందని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం ముస్లీంలను ఓట్ బ్యాంక్ గానే చూసిందని ఆయన ఆరోపించారు. ఈద్గా మైదాన వివాద పరిష్కారానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వక్ఫ్ బిల్లుకు ముస్లీం పెద్దలు సూచించిన సవరణలను ప్రధాని మోది దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల తీసుకెళ్ళే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు మబ్బు దేవనారాయణ రెడ్డి, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్య , డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ, కార్పొరేటర్లు ఎస్ కే బాబు, వరికుంట్ల నారాయణ, ఈద్గా కమిటీ చైర్మన్ ఎస్‌ఎండి రఫీ,మహబూబ్ బాషా, మహేష్ యాదవ్, మునిశేఖర్ రాయల్, జనసేన నాయకులు రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాస్, జీవకోన సుధా, బాబ్జీ, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆముదాల వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మణి నాయుడు ఆధ్వర్యంలో

# రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి ఉగ్గుమూడి గురునాధంకు సన్మానం

**సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇంచార్జ్ నూకతోటి రాజేష్**



బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 31,మనం న్యూస్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన ఉగ్గుమూడి గురునాధం కు ఆ పార్టీ మండల అధ్యక్షులు కొణతనేని మణి నాయుడుఆధ్వర్యంలో సోమవారం సన్మానసభను ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త నూకతోటరాజేష్ హా జరయ్యి,నూతనంగా ఎన్నికైన ఉగ్గుమూడి గురునాధం ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన తో పాటు బీరేంద్ర రాజు,బాను ప్రకాష్ రెడ్డి హాజరయ్యి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని వరదయ్యపాలెం మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి,తిలక్ బాబు,దామోదరరెడ్డి,చిన్నా,మహేంద్ర,వినోద్,భాస్కర్,ఎంటెక్ బాబు పలువురు గురునాధం కు శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు జిల్లా నాయకులు రాకేష్, బి యన్ కండ్రిగ మండల నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురునాధం మాట్లాడుతూ పార్టీకి సుదీర్ఘ సేవలందించిన తనని పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గుర్తించి రాష్ట్ర స్థాయిలో పదవిని అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ పెద్దలకు,వైసీపీ పార్టీకి రుణపడి ఉంటానని,ఇంతటి ప్రేమా ఆప్యాయతలు చూపిస్తూ,ఈకార్యక్రమం ఏర్పాటు చేసిన మండల అధ్యక్షులు మణి నాయుడుకు, ముఖ్య అతిథిగా విచ్చేసిన నూకతోటి రాజేష్ కి,వరదయ్యపాలెం మండల నాయకులకు, బి యన్ కండ్రిగ వైసీపీ, నాయకులకు కార్యకర్తలు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రా,జిల్లా,నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, వైస్ ఎంపీపీ బాబురెడ్డి మాజీ ఎంపిపి మాణికల వెంకటమ్మ, సీనియర్ నాయకులు సాయి నాయుడు, ,కోటేశ్వరరావు, జయచంద్రనాయుడు,మాజీ సర్పంచ్ గురవయ్య, ప్రసాద్ పాల్, సురేష్.వెంకటాద్రి, దినకర్ బాబు, కృష్ణయ్య, చంద్ర,కేశవులు,మిథున్ రెడ్డి, కిరణ్ యాదవ్, కార్యకర్తలు,యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# శ్రీకాళహస్తిలో భక్తిశ్రద్ధలతో ముస్లీంల రంజాన్ వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.**



శ్రీకాళహస్తి, మార్చి 31,మనం న్యూస్: శ్రీకాళహస్తిలో రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు చేశారు. పెద్దమసీదు, చిన్నమసీదు, కుమారస్వామి తిప్పవీధి తదితర ప్రాంతాల్లోని మసీదులు, ఈదులగుంట ఈద్గా,అయ్యలనాయుడుచెరువులోని ఈద్గాతోపాటు పలు పవిత్ర ప్రదేశాల్లో ముస్లీం సోదరుల ప్రార్ధనలు నిర్వహించారు.. ఆయా ప్రార్ధనల్లో ముస్లిం మతపెద్దలు రంజాన్ సందేశాన్ని వినిపించి అందులోని విషయాలను వెల్లడించారు. అనంతరం ముస్లీం సోదరులు, సోదరీమణులు ఒకరినొకరు అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు. నియోజవకర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రత్యేక సమావేశం ఉండడంతో ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయారు. అందుకు పరిస్థితిని అర్ధం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చరవాణీ ద్వారా ఎమ్మెల్యే తన సందేశాన్ని వినిపించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, ప్రార్ధనలతో రంజాన్ మాసం ముగిసిందన్నారు. జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయాగుణం ముస్లీం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపంగా పేర్కొన్నారు. రంజాన్ మాసం ఖురాన్ అవతరణకు చిహ్నంగా భావిస్తారని చెప్పారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని ఈదులగుంట ఈద్గాను సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా నూతన నమాజ్ వాల్ ను సాంప్రదాయ ప్రకారం అకర్షణియంగా నిర్మించారని తెలిపారు. దుస్థితిలో కొట్టుమిట్టా డుతున్న ఈద్గా అవరణలోని షాదీమహాల్ కు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మొత్తంగా ఇప్పటి వరకు ఈద్గా అభివృద్ధి పనులను రూ.50లక్షలు వెచ్చించి చేయించారని నాడు గోపాలన్న.. నేడు సుధీరన్నలు ముస్లీంలకు అభివృద్ధి ప్రధాతలుగా నిలుస్తున్నారని కొనియాడారు.

# సత్య వర్తనకు,భక్తి భావానికి పత్రీక "రంజాన్ "





**చంద్రగిరి ఈద్గా మైదానంలో ఘనంగా రంజాన్ వేడుకలు**

చంద్రగిరి: సత్యవర్తనకు,భక్తి భావానికి రంజాన్ పత్రీక అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నరు.చంద్రగిరి ఈద్గా మైదానంలో సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పులివర్తి వినీల్ ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో ప్షర్థనలో పాల్గొన్నారు. "ఈద్-ఉల్-ఫితర్" సందర్భంగా పులివర్తి వినీల్ ముస్లీం సోదరి, సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వినీల్ మాట్లాడుతూ 30 రోజుల పాటు నియమ నిష్టలతో అల్లాను ప్రార్థించే ముస్లిం సోదరుల రంజాన్ దీక్ష గొప్పదన్నారు.మన ఎమ్మెల్యే పులివర్తి నాని పై దాడి జరిగినప్పటికీ,ప్రజల ఆశీర్వాదంతో ఆయన ప్రాణాలతో బయట పడ్డారని వినీల్ అన్నరు.ముస్లిం సోదరులు అందించే ఆశీర్వాదం తమ కుటుంబానికి ఎంతో విలువైనదని చెప్పారు. అందరి ఆశీర్వాద బలంతో ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలవగలిగారని తెలిపారు తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని, మత,రాజకీయ భేదాలను విడిచిపెట్టి ప్రజాసేవ చేయడమే తమ లక్ష్యంగా చెప్పారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తమతో నేరుగా సంప్రదించాలన్నారు.ముస్లిం సోదరులను గుండెల కు హత్తుకొని ఈద్ ముబారక్ చెబుతూ "రంజాన్ శుభాకాంక్షలు" తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ గౌస్ బాషా, ఆర్ మునిరత్నం రాయల్, సక్కూరి ధనుంజయ రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు, ముస్లిం నాయకులు మత పెద్దలు పాల్గొన్నారు

# అలిపిరి టోల్ గేట్ లో వ్యక్తి హల్చల్

**తిరుమల జీ.ఎం.సి గేటులో అదుపులోకి అన్యమతస్థుడి రాకపై టిటిడి విజిలెన్స్ ఆరా**



తిరుమల,మార్చి31,మనం న్యూస్: తిరుమల అలిపిరి చెక్ పాయింట్ దగ్గర ఓ వ్యక్తి హల్ చల్ చేశాడు. చెక్ పాయింట్ వద్ద బైక్ ను ఆపకుండా తప్పించుకుని తిరుమల వైపు దూసుకెళ్లాడు. అమీర్ అంజాద్ ఖాన్ అనే అన్యమతస్థుడుఅతన్ని నిలువరించేందుకు భద్రతా సిబ్బంది చాలా ప్రయత్నించారు. కానీ అతను వేగంగా దూసుకెళ్లాడు. అంతేకాకుండా ఘాట్ రోడ్డులో ర్యాష్ డ్రైవింగ్ తో వెళ్లడంతో పలు వాహనాలను ఢీకొట్టాడు. అతన్ని జీఎన్సీ టోల్ గేట్ వద్ద విజిలెన్స్ సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.సోమవారం ఉదయం 6 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అలిపిరి నుంచి తిరుమల వరకు ఓ సాధారణ వ్యక్తి తన బైక్ పై వెళ్తుంటే అతన్ని అదుపులోకి తీసుకునే వ్యవస్థ టీటీడీ వద్ద లేకపోవడం తిరుమలలో ఉన్న భద్రతా డొల్లాతనాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకులు జరుగుతున్న టైమ్ లో ఓ అన్యమతస్థుడు తిరుమల వైపు దూసుకెళ్లడం వెనుక ఏమైనా కారణం ఉందా అనేది విజిలెన్స్ సిబ్బంది ఆరా తీస్తున్నారు.

# మండలం అంతటా భక్తిశ్రద్దలతో రంజాన్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ఊరి బయట ఈద్గాలో మంచి బుద్ధి జ్ఞానం ప్రవర్తన ఆరోగ్యాన్ని ప్రసాధించాలని అల్లాను స్మరిస్తూ భక్తి శ్రద్దలతో నమాజ్ చేసుకున్నారు ఈ పండుగ సందర్భంలో ఆధ్యాత్మిక చింతనతో ద్వేషాలను విడనాడి ప్రేమాను రాగాలతో అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ రంజాన్ పండుగని మండలంలోని రాళ్ళబుదుగూరు, ములుగు కృష్ణాపురం, దుంకుమాని పల్లి, కేపీ మిట్ట, శాంతిపురం మరియు పలు గ్రామాల ముస్లిం సోదర్లు రంజాజ్ పండుగని భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా వక్ఫ సవరణ బిల్లు 2024 కు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేశారు.వక్ఫ పరిరక్షణకు ముస్లిలు అందరూ నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు.

# యువ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దెందుకు రోబోటిక్స్ కంపెనీతో ఒప్పందం.




సత్యవేడు, మార్చి 31,మనం న్యూస్: భవిష్యత్తులో విద్యార్థులను యువశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతోనే రోబోటెక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నట్టుసత్యవేడు సన్ రైస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సతీష్ తెలిపారు.సోమవారం స్థానిక సన్ రైస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో చైర్మన్ ఎస్ ప్రియాంక అధ్యక్షతన రోబోటిక్స్ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ 2డి,3డి,ఏఎల్ రోబోటిక్స్లో ప్రతి శుక్రవారం ప్రయోగాత్మకంగా ప్రదర్శన ఉంటుందన్నారు.మారుతున్న వాతావరణం,పనులకు అనుగుణంగా ఉండే రోబోట్ల అభివృద్ధిలో కూడా ఈ సాంకేతికత ఉపయోగిస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.ఇందులో భాగంగానే భవనాల మిషనరీ,నిర్మాణ శైలి, సృజనాత్మకత వంటివి పెంపొందించుకునే అవకాశాలు ఉందన్నారు.రోబోటిక్స్ రీజనల్ మేనేజర్ చరణ్ మాట్లాడుతూ మానవుడు చేయాలని కొన్ని క్లిష్టతర పనులను కూడా రోబోలతో చేయించుకోవచ్చున్నారు.రోబోటిక్స్ వాటి పనితీరు వంటి విషయాలపై ప్రయోగాత్మకంగా ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సన్ రైస్ ప్రిన్సిపాల్ ఆశగోపాల్, ఉపాధ్యాయులు నిర్మల,ఉమ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు



చౌడేపల్లి మార్చి 31 మనం న్యూస్: తల్లిదండ్రులపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన కొడుకు కోడలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ కొత్తకోటకు చెందిన వృద్ధ దంపతులు చిన్న రెడ్డప్ప 85 రాజమ్మ 78 లపై వారి కుమారుడు మనోహర్ రెడ్డి కోడలు సరస్వతి దాడి చేసి గాయపరిచారు తల్లి

# ఎస్సై విశ్వనాథ నాయుడుని పరామర్శించిన నూకతోటి రాజేష్, సుధాకర్ రెడ్డి.



బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 31,మనం న్యూస్.బుచ్చినాయుడు కండ్రిగ ఎస్సై విశ్వనాథ నాయుడు ఇటీవలే జరిగిన యాక్సిడెంట్ కారణంగా తిరుపతి లోని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గ ఇంచార్జ్ నూకతోటి రాజేష్ ఆరణి సుధాకర్ రెడ్డిలు సోమవారం పరామర్శించారు.వీరితో పాటు వైకాపా నాయకులు బీరేంద్ర రాజు ,భాను ప్రకాష్ రెడ్డి మండల వైకాపా అధ్యక్షులు మణి నాయుడు.,వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గురునాధం ఎస్ ఐ ని పరామర్శించారు.

### మా "చంద్రన్న " కోరుకున్న విధంగా రాష్ట్ర వ్యాప్తంగా

# యాదవులు బిసి ల సంక్షేమం అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తా

**పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తా : జి నరసింహ యాదవ్**




తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం 1982 నుండి పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, %చీ=% అభిమానిగా,నారావారి కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యంతో 43 ఏళ్ల రాజకీయ జీవితంలో పార్టీలో అత్యధిక పదవులలో, ఆ పదవులకే వన్నె తెచ్చేలా చేశానని రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాటినుండి నేటి వరకు పార్టీ ఆదేశానుసారం, రాష్ట్రస్థాయి పదవులు, జిల్లాస్థాయి పదవులే కాకుండా పార్టీ పరిశీలకులుగా కూడా వివిధ ప్రాంతాలలో పనిచేశారన్నారు. ఎక్కడ గాని నాకిచ్చిన బాధ్యతను విస్మరించకుండా పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించి పార్టీ ఎదుగుదలకు కృషి చేశానన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు తదనగుణంగా ఆయన ఇచ్చే ఆదేశాలను తూచా తప్పకుండా పాటించానన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హాయంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో ఒక్కసారి కూడా మీటింగ్ నిర్వహించినట్లుగా రుజువులు లేవని, మినిట్ బుక్ కూడా మెయింటైన్ చేయలేదన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రతి మూడు నెలలకు ఓసారి మీటింగ్ జరిపి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యాదవ సామాజిక వర్గానికి సంబంధించిన వారికి కార్పొరేషన్ ద్వారా ఎటువంటి మేలు జరుగుతుందో వాటన్నింటినీ తెలుసుకొని తదనుగుణంగా వారికి మేలు చేయాలని ఆలోచన ఉందని, దీనికి ఉన్నతాధికారులు తగిన సహకారాన్ని అందించాలని ఇప్పటికే కోరానన్నారు. అన్ని జిల్లాలలో పర్యటిస్తూ ఆయా ప్రాంత యాదవుల పరిస్థితిని సమీక్షించి వారికి ఆర్థిక చైతన్యం చేయడానికి కార్పొరేషన్ ద్వారా ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్నారు. తిరుపతిలో బీసీ భవన్, జగజ్జీవన్ రామ్ భవన్, కాపు భవన్ ముఖ్యంగా జర్నలిస్టు సోదరులకు హౌసింగ్ ద్వారా ఇళ్లను కేటాయించడానికి ప్రత్యేక లక్ష్యంగా పనిచేస్తానన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధి కోసం దశాబ్దాల నుండి తమ కుటుంబం పోరాడుతోందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూరు భాస్కర్ యాదవ్ పుష్పావతి యాదవ్,, యాదవ సంఘం నాయకులు కట్టా జయరాం యాదవ్, బిసి నాయకులు లక్ష్మయ్య సుబ్బుయాదవ్, రామారావు తదితరులు పాల్గొన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నేను 2-4-2025 బుధవారం ఉదయం 9 %శీ% 12 గంటలకు డైరెక్టర్ ల తో కలిసి ప్రమాణస్వీకారం చేస్తున్నాము